

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

05 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## రవి కిరణం కుటుంబం నుంచి క్రాంతి వికాసం అక్టోబర్ 3



**కోదాడ అక్టోబర్ 4, (సత్యనిష్ఠ)** కోదాడ నియోజకవర్గ పరిధి లోని కాగిత రామ చంద్ర పురం గ్రామ నివాసి దోసపాటి రవి కిరణం కుటుంబం నుండి క్రాంతి వికసించిన రోజు అక్టోబర్ 3 , ఈ కుటుంబం లో ఇద్దరు మగ పిల్లల తర్వాత కాంతమ్మ పుట్టాల్సి ఉండగా, క్రాంతి కిరణం వికసించింది. 1,దోసపాటి సతీష్ కుమార్,2 దోసపాటి ఫిరోజ్ కుమార్ తర్వాత ఆడపిల్ల జన్మించాల్సి ఉంది. కానీ అమ్మమ్మ వారసత్వ పరిస్థితులు, మూడో సంతానం కూడా మగ పిల్లవాడే ఆయనే ప్రభుత్వ ఉపాధ్యాయు డు, క్రాంతి కుమార్ ఆయన జన్మదిన వేడుకలు సూర్యాపేట పట్టణం లోనూ నడిగూడెం మండలం కాగిత రామ చంద్రపురం గ్రామం లోను జరిగాయి. ఈ సందర్భంగా పలువురు బంధువులు, స్నేహితులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి తన జీవితంలో మరిన్ని విజయాలు సాధించి, ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నామనీ తెలిపారు, అనంతరం కేకులు, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

## సాగు చేసిన పంటలను పరిశీలించిన అధికారులు, రైతులు

**కోదాడ – అక్టోబర్ 4 (సత్యనిష్ఠ)** సూర్యాపేట జిల్లా నుండి వివిధ మండలాల అభ్యుదయ రైతులను "ఆత్మ" అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నాగిరెడ్డి పల్లి, బెల్లంకొండ, కంది వారి పాలెం లో సేంద్రియ పద్ధతి లో వివిధ పద్ధతుల లో పండించే పంటలను, పరిశీలన నిమిత్తం చూసేటందుకు "ఫార్మర్స్ ఎక్స్చేంజ్ విజిట్" సూర్యాపేట జిల్లా డిస్టిక్ అగ్రికల్చర్ అధికారి సురేందర్ రెడ్డి, గడ్డిపల్లి కెవికె మృతిక శాస్త్రవేత్త కిరణ్ కుమార్ గారు మరి యు ఏ ఈ ఓ, ల ఆధ్వర్యంలో వెళ్లడం జరిగినది. ఈ ప్రదేశాలలో కంది సాగు, కూరగాయలు, వరి పొలాలను పరిశీలించటం జరిగినది. అక్కడి రైతులు ఎలాంటి పురుగు మందులు వాడకుండా జీవామృతం నీమాస్త్రం, అగ్ని అస్త్రం, ఆవు పేడ,



మూత్రం ద్వారా మరియు దశ పత్ర కషాయము లను తయారు చేసుకొని వారు సాగు చేసే పైరులకు వినియోగి ంచటం జరుగుతున్న దృశ్యాలను గమనించటం జరిగినది. ఈ విధంగా పండించిన పంటల కు అక్కడి ప్రభు త్వం మార్కెటింగ్ కూడా కల్పించడం జరిగినది. ఈ విధంగా పండించిన పంటలను వినియోగించ డం ద్వారా భవిష్యత్తు తరాల వారికి ఆరోగ్యకర మైన భూమి ఆరోగ్యకరమై న ఆహార ఉత్పత్తులను అందించే టందుకు ఉపయోగ పడుతుంది. ఈ కార్యక్రమ ంలో జిల్లా అధికారి డి ఏ ఓ సురేంద్ర మోహన్ రెడ్డి, గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త కిరణ్ కుమార్, ఏ ఈ ఓ లు, రైతులు, వ్యవసాయ జర్నలిస్టు మొలుగూరి గోపి, అభ్యుదయ రైతు మారిశెట్టి నరసింహారావు, సేంద్రియ పద్ధతి ఆసక్తిపరులు, రైతులు కన్నెబో యిన వెంకన్న, ఎలకా సంజీవరెడ్డి, మాతంగి శ్యాంబాబు, మన నడిగూడెం మండలంతో పాటు పలువురు రైతులు వివిధ గ్రామాల నుండి పాల్గొనైనది.

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్**



**సత్యనిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి:** నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణ కేంద్రంలో జరగనున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ పిలుపునిచ్చారు. ఆదివా రం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూ డెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఈ జాతీయ మహాసభలకు దేశవ్యాప్తంగా 2400 మంది రైతు ఉద్యమ నాయకులు హాజరవుతారని, రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. ఎల్-నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండటంతో రైతులు అరకొర బోర్లు, బావుల కింద వ్యవసాయం చేశారని, పండిన పంట చేతికి వస్తుందో రాదో అనే ఆందోళనలో రైతాంగం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతుల సమస్యలపై నివేదిక తయారు చేసి, వలసల నివారణకు చర్యలు తీసుకొని రైతులను, కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు 16 గంటల నిరంతర విద్యుత్ అందించాలని, రైతు రుణమాఫీ, రైతుబంధును వెంటనే అమలు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. కూలీలు ఉపాధి లేక పట్టణాలకు వలస వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వృధా ఖర్చులు మాని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పందిరి వీరారెడ్డి, కుసుమ భిక్షమారెడ్డి, రాఘవరెడ్డి, చిలకర పెంటయ్య, పోలేపల్లి లచ్చయ్య, నాగవల్లి నాగరాజు, చిలక భిక్షం, పుల్లమ్మ, నాగమణి, ఎం. వీరస్వామి, పిట్ట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాడిపశువుల దొంగతనం నల్లగొండ జిల్లాలో

# పేద రైతుకు గుండెకోత!

**మర్రిగూడ-సత్య నిష్ఠ :**చెమటోడ్చి సాకే నేలలో, కన్నబిడ్డల కంటే ఎక్కువగా చూసుకునే పాడిపశువులే ఆ రైతన్నకు సర్వస్వం. రోజంతా కష్టపడి, సాయం త్రం వేళ ఆత్మీయంగా నిమిరి కొట్టంలో కట్టేసి వెళ్లిన ఆవులు తెల్లారేసరికి మాయమయ్యాయి. కంటికి రెప్పలా కాపాడుకున్న ఆవులను దుండగులు ఎత్తుకెళ్లడంతో ఆ పేద రైతు గుండె పగిలింది. ఈ విషాద ఘటన నల్లగొం డ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.

**అర్ధరాత్రి పంజా విసిరిన దుండగులు**

బాధితుడు, స్థానికుల కథనం ప్రకారం.. రాంరెడ్డిపల్లి శివారులోని తన వ్యవసాయ బావి వద్ద రైతు రోజులాగే శనివారం సాయంత్రం ఆవులను కొట్టంలో కట్టేసి ఇంటికి



వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దుండగులు అర్ధరాత్రి వేళ పంజా విసిరారు. వాహనంలో వచ్చి ఆవులను ఎత్తుకెళ్లినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఉదయాన్నే కొట్టం వద్దకు వెళ్లి చూసిన రైతుకు ఆవులు కనిపించకపోవడంతో ఆవేదనకు గురయ్యాడు.

**పోలీసులకు ఫిర్యాదు**

జీవనాధారమైన పాడిపశు వులు చోరీ కి గురికావడంతో ఆ పేద రైతు కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ ఘటనపై బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తు వేగవంతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న పశువుల దొంగతనాలపై స్థానిక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

- **20 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ --అక్టోబర్ 4 (సత్యనిష్ఠ):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ రోజు కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ గర్జన సభ పెట్టడం అభినందనీయమే కానీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం అవకాశం ఇవ్వాలని అన్నారు. గవర్నర్ కోటాలో భర్తీ అయ్యే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఇద్దరికి అవకాశం కల్పించాలనీ లింగంగౌడ్ కోరారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ట్రాఫిక్, వాహనదారులకు అవగాహన కార్యక్రమం



కోదాడ – అక్టోబర్ 4 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో రంగా థియేటర్ సెంటర్లో బిజెపి పార్టీ నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభయాన్ లో భాగంగా సూర్యాపేట జిల్లా బిజెపి ఓ బి సి అధ్యక్షులు కట్టుకోజు నాగేంద్ర చారి ఆధ్వర్యం లో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కావున ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు యశ్వంత్, పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియంత్రణ పై అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసు కోవాలని తెలియ జేశారు. అలాగే ఈ కార్యక్రమం లో కోదాడ టౌన్ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్, టౌన్ ప్రధాన కార్యదర్శి వనం నాగేశ్వరరావు, ఓబిసి జిల్లా ట్రెజరర్ గోధుమల హనుమా చారి, జిల్లా జనార్దన్, కనుమరల పూడి శ్రీహరి, వంగాల పిచ్చయ్య, పిడతల శంకర్, యాద కిరణ్, కోదుమూరు ప్రవీణ్, ఏపూరి సత్యరాజ్ మాదిగ, కొండ్లి రవి కుమార్, బడవత్ రమేష్ నాయక్, సాంబయ్య మొదలగు వారు పాల్గొని వాహనదారులకు సూచనలు చేశారు.

# పల్లె పాటల మాంత్రికుడు మట్టిలో మాణిక్యం..

- మన జంగారెడ్డిగూడెం మైనం ప్రవీణ్
- 2008 నుండి జానపదమే ఊపిరిగా..
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదుకుంటే మరెన్నో పాటలతో సేవకు సిద్ధం






తిప్పర్తి–అక్టోబర్ 4(సత్యనిష్ఠ) తిప్పర్తి మండలం జంగారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మల్లేపల్లి వారి గూడెం చెందిన మైనం ప్రవీణ్ సామాన్యుడు కాదు.. పల్లె పాటల మాంత్రికుడు.జానపదం, బతుకమ్మ, మోటివేషన్, పోకు పాటలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన కళాకారుడు. 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తన కళా ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రవీణ్, అప్పట్లో ప్రభుత్వ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత, నీటి వినియోగం, వాటర్ షెడ్, స్వైన్ ఫ్లూ, ఆధార్ కార్డులు, హెచ్ఐవి పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడా నికి రాష్ట్రంలోని ప్రతి జిల్లా తిరిగి పాటలు పాడారు. ఆ తర్వాత యూట్యూబ్ ద్వారా వెలుగులోకి వచ్చి తొలి పాటగా 'ఆటో కిరాయి' పాటతో యువతను ఉత్తేజపరిచారు.'ఉత్తో మనుషులేరు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

**రాజకీయాల్లోనూ తన మార్క్:** 2020 నుండి రాజకీయ నాయకులపై పాటలు పాడుతున్న ప్రవీణ్, తన అభిమాన నాయకుడు, రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిపై, అలాగే జిల్లా మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిపై ప్రత్యేక పాటలు రాసి పాడారు. తన సొంత మండలమైన తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన బద్దం రజిత సుధీర్ గారి కోసం 4 ప్రత్యేక ఎన్నికల పాటలు పాడి, వారు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆ గెలుపు తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ప్రవీణ్ అన్నారు. తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ ముఖ్య అనుచరుడిగా కొనసాగుతు న్న ప్రవీణ్, వృత్తి రీత్యా రైతు, ట్రాక్టర్, డోజర్ డ్రైవర్ గా కష్టపడి జీవనం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పాటల రికార్డింగ్ ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ "చిన్నప్పటి నుండి నేను ఆరాధిస్తూ వచ్చిన మా అభిమాన నాయకుడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు నన్ను ఆర్థికంగా ఆదుకుంటే, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మరెన్నో పాటలు రాసి పాడి ఆ రుణం తీర్చుకుంటాను. మా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ గారి సహకారంతో ముందుకు సాగుతాను" అని తెలిపారు. పదిహేనేళ్ల పైగా కళను నమ్ముకుని బతుకుతున్న ఇలాంటి కళాకారు డిని ప్రభుత్వం, మంత్రి గారు ఆదుకోవాలని తిప్పర్తి మండల ప్రజలు కోరుతున్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రదానం

### నేత్రదానంతో వెలుగులు నింపుదాం



కోదాడ – అక్టోబర్ 4 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణానికి చెందిన తవిడిశెట్టి గోపమ్మ ఆదివారం వారి నివాసంలో ఆకస్మిక మరణం పొందిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులు సామాజిక బాధ్యత తో బాధలో ఉండి కూడా తల్లి నేత్రాలను దానం చేశారు. స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు పందిరి సత్య నారాయణ, ప్రవీణ, రాజశేఖర్ సహకారం తో ఖమ్మం నేత్రాలయం వారిని సంప్రదించి నేత్రాలను దానం చేశారు. మానవత్వం తో స్పందించిన కుటుంబ సభ్యుల ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. నేత్రదానం చేసేందుకు అపోహాలు విడి నలుగురికి కంటి చూపు ను ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం లో నేత్రదానం కో ఆర్డినేటర్ పైడిమర్రి సుధాకర్, వైద్యులు నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు కళ్యాణి, నాగలక్ష్మి, అరుణ, పుష్పావతి, శోభ, యాదా హను మంత రావు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మండల కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా మునుగంటి శివ ఉపేంద్ర చారి

- కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు





కోదాడ ,– అక్టోబర్ 4 (సత్యనిష్ఠ) కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణం లోని కార్పెంటర్ల సంఘ భవనం లో జరిగిన నూతన అధ్యక్షుడు మునుగంటి శివ, ఉపేంద్రచారి ప్రమాణ స్వీకారానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శివ ఉపేంద్ర చారి చే ప్రమాణ స్వీకారం చేయించి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కార్పెంటర్ల సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసు కోవాలన్నారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకు వస్తే మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారం తో పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థా పక అధ్యక్షులు మోత్కూరి వీరభద్ర చారి, మాజీ అధ్యక్షులు రేపూరి సత్యనారాయణ చారి, గొల్లపల్లి సత్యనారాయణ చారి, మల్లెల అనంత చారి, తల్లోజు నరసింహా చారి, సో మోజు వెంకటాచారి, గొల్లపల్లి వీరాచారి, పో లోజు తిరుపతా చారి, సంఘ పెద్దలు అనీ ల్, డాక్టర్ బ్రహ్మం, వెంకట నారాయణ, కృష్ణయ్య, నరసింహా చారి పాల్గొన్నారు.

## తిరుమలగిరి (సాగర్) మండల వార్డ్ మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక



**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్** : తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షు రాలు నాగబెల్లి జ్యోతి గారి ఆదేశానుసారం, రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలగిరి (సాగర్) మండల వార్డ్ మెంబర్ల ఫోరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమలగిరి (సాగర్) మండల వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షురాలుగా రామావత్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శాగం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆంగోతు సర్దార్ నాయక్, తాదూరు రాజయ్య చారి, ఉపాధ్యక్షులుగా దుగ్గే శివప్రసాద్, మెగావత్ శ్రీరాములు, సహాయ కార్యదర్శులుగా చిట్యాల సాయి, ధనావత్ లక్ష్మి, యూత్ అధ్యక్షులుగా ఆంగోతు ముని నాయక్, మహిళా అధ్యక్షురాలిగా కటికర్ల సౌందర్యలను ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు వార్డ్ మెంబర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వార్డ్ మెంబర్ల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. వార్డ్ మెంబర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి రావాల్సిన హక్కులు, గౌరవం మరియు అభివృద్ధి అవకాశాల కోసం తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ల ఫోరం నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వార్డ్ మెంబర్లు, ఫోరం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.